ప్రజాశక్తి

మంగళవారం 28 మార్చి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

హెచ్‌ఎంకు దేహశుద్ధి

విద్యార్థినులతో అనుసచిత ప్రవర్తనపై తల్లిదండ్రుల ఆగ్రహం

ప్రజాశక్తి-నరసరావుపేట

విద్యార్థినులతో మండలంలోని రావిపాడులో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి అసభ్యకరంగా ప్రవర్తించాడని తల్లిదండ్రులు సోమవారం ఆందోళనకు దిగారు. 2 నెలల క్రితం ఉప్పలపాడు నుండి రావిపాడు ప్రాథమిక పాఠశాలకు ప్రమోషన్‌పై వచ్చిన నరసింహమూర్తి ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రశ్నించగా.. ఇలాంటివన్నీ ప్రభుత్వ పాఠశాలలో సహజం.. దిక్కున్నచోట చెప్పుకోండి.. అని బెదిరింపు ధోరణిలో మాట్లాడడారని స్థానికులు మండిపడ్డారు. హెచ్‌ఎంకు దేహశుద్ధి చేశారు. అనంతరం ఆయన ఎక్కడికి వేళ్లకుండా పాఠశాలకు తాళం వేసి నిర్బంధించారు. పోలీసులు పిలిపించి అప్పగించారు. విషయం తెలుసుకున్న మండల విద్యా శాఖాధికారి జ్యోతి కిరణ్ పాఠశాలకు చేరుకున్నారు. ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. విద్యార్థినుల ఫిర్యాదు మేరకు నరసింహమూర్తిని పోలీసులు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా హెచ్‌ఎంకు మరో ఉపాధ్యాయిని వత్తాస పలుకుతున్నారంటూ ఆగ్రహానికి గురయ్యారు.



హెచ్‌ఎం నరసింహ మూర్తికి దేహశుద్ధి చేస్తున్న మహిళలు

మిర్చి రైతు కంట కారం





- నిండా ముంచిన వానలు
- దెబ్బతిన్న పంట నాణ్యత
- గుంటూరు యార్డులో ధరలు తగ్గుముఖం
- క్వింటాళ్‌కు రూ.2 వేల వరకు కుదింపు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇటీవల అకాల వర్షాలతో తడిసిన మిర్చి యార్డుకు వస్తుందని, నాణ్యత తగ్గిందని, తేమ శాతం ఎక్కువగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి సరుకు వస్తుంది. వాస్తవంగా వర్షాల వల్ల ఇబ్బందులు వచ్చినా రైతులు చాలా వరకు జాగ్రత్తలు పాటించి మిర్చి తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా కొన్నిచోట్ల టార్పాలిన్ పట్టాలు ఏర్పాటు చేసినా అధికవర్షాలు కురిసిన ప్రదేశాల్లో కల్లాల్లో మిర్చి తడిసింది. మిర్చిపైరుపైన ఉన్న కాయలు తడిసిపోవడం వల్ల నాణ్యత దెబ్బతిందని చెబుతున్నారు.

మిర్చికి మంచి రేటు వుందని భావించి అధికంగా పెట్టుబడిపెట్టిన రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి. గుంటూరు, పల్నాడు జిల్లాలోని ప్రత్తిపాడు, సత్తెనపల్లి, చిలకలూరిపేట, తాడికొండ, గురజాల, వినుకొండ, మాచర్ల తదితర ప్రాంతాల్లో అకాల వర్షాల దాటికి మిర్చి పంటకు నష్టం

▶ 2లో



ఇటీవల వాన కారణంగా గుంటూరు మిర్చియార్డులో ఆరబోసిని మిర్చిని గోతాలకు ఎత్తుతున్న కూలీలు

సర్పంచ్‌కు తెలియకుండా గ్రామసభ

ప్రొటోకాల్ ఉల్లంఘనపై ఎంపిడిఒకు కొత్తలూరు సర్పంచ్ ఫిర్యాదు

ప్రజాశక్తి - శావల్యాపురం

రాజకీయాలకు అతీంగా వ్యవహరించాల్సిన అధికారులు ప్రొటోకాల్‌ను విస్మరించి అధికార పార్టీకి తొత్తులుగా మారుతున్నారని, నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని శావల్యాపురం మండలం కొత్తలూరు సర్పంచ్ గుంటూరు నాగమల్లీశ్వరి ఆవేదన వెలిబుచ్చారు. తనతోపాటు ఉపసర్పంచ్‌కూ సమాచారం లేకుండా సోమవారం గ్రామసభను నిర్వహించారని ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఉపసర్పంచ్‌తో కలిసి విషయాన్ని ఎంపిడిఒకు సర్పంచ్ వివరించారు. అయితే పంచాయతీ కార్యదర్శి ద్వారా సమాచారం అందలేదా? అని సర్పంచ్‌ను ఎంపిడిఒ అడుగగా లేదని సర్పంచ్ చెప్పారు. దీనిపై తాను జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాద చేస్తానని, న్యాయపోరాటమూ చేస్తానని చెప్పారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వేల్పూరు సర్పంచ్‌గా ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు భార్య ఆదిలక్ష్మి సర్పంచ్‌గా పని చేశారని, ఆ సందర్భంలో ఇలా ఏమీ చేయలేదని, ఇప్పుడు ఇంత దారుణమా? అని ప్రశ్నించారు. అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలేగాని ఇలా అధికార పార్టీకి పూర్తి అనుకూలంగా, వారి కనుసన్నల్లో నడవడం సరికాదని అన్నారు. ఇది తమకు ఘోర అవమానమని, ఎన్నికైన తమను ఇలా అవమానిస్తారా? అని ఆవేదన వెలిబుచ్చారు.



ఎంపిడిఒకు ఫిర్యాదు చేస్తున్న కొత్తలూరు సర్పంచ్ గుంటూరు నాగమల్లీశ్వరి

గుంటూరు నగరంలో కొలిక్కిరాని సిటీ కేబుల్ ప్రసారాలు

- చెక్‌పెట్టేందుకు వైసిపి వ్యూహం
- బుల్లితెరపై ఆధిపత్యం కోసం ప్రయత్నాలు

స్పందన లో ఫిర్యాదు చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సిటీకేబుల్‌కు ఇతర నెట్ వర్క్‌ల నిర్వాహకుల మధ్య ఆధిపత్య పోరు కారణంగా గుంటూరు నగరంలో కేబుల్ ప్రసారాలు మూడ్రోజులుగా నిలిచాయి. కేబుల్ వ్యాపారంలో దూసుకుపోవాలని తలంపుతో విద్యుత్ శాఖ అధికారుల ద్వారా స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను వైసిపి ప్రజాప్రతినిధులు తొలగింపజేశారు. వీటి పునరుద్ధరణకు ప్రయత్నించిన మెకానిక్‌లపై రెండ్రోజులుగా కేసులు పెట్టించి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. దీంతో వారుకూడా వెనుకంజ వేశారు.

సిటీ కేబుల్ యాజమాన్యం

▶ 2లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (మంగళవారం సాయంత్రం): 6.25

సహరీ (బుధవారం ఉదయం) : 4.49

6 నుంచి ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

2లో

చిలకలూరిపేటలో 104 వాహనాలను ప్రారంభించిన మంత్రి రజని

వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



మంగళగిరి ఎస్ఐ గా క్రాంతి కిరణ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మంగళగిరి


మంగళగిరి పట్టణ ఎస్ఐగా క్రాంతి కిరణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పట్టణ ఎస్ఐ గా విధులు నిర్వర్తించిన నారాయణ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో గుంటూరు జిల్లా రూరల్ పరిధిలో అనేక పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన క్రాంతి కిరణ్ మంగళగిరి ఎస్ఐగా బదిలీపై వచ్చారు.



పౌరాణిక కళాకారుడు వెంకటరామయ్యకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్ లో సోమవారం ఎన్టీఆర్ నటించిన తిరుగులేని మనిషి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారుడుని సన్మానించే కార్యక్రమంలో పట్టణ పౌరాణిక నాటక కళాకారుడు నరాలశెట్టి వెంకటరామయ్య ను పార్టీ సీనియర్ నాయకులు గోగినేని రామకష్ణ, ఆలపాటి వీరాంజనేయులు,ఎ వసంతరావు, డి. శ్రీనివాసమూర్తి, డి. ఉమామహేశ్వరరావు తదితరులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. థియేటర్ కమిటీ సభ్యులు పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, వి శివప్రసాద్ పాల్గొన్నారు.



ఐరన్ క్యూ లైన్ ల తయారీకి లక్ష విరాళం

ప్రజాశక్తి-తెనాలి

ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించ తల పెట్టిన ఐరన్ క్యూలైన్ల కు దాతలు రూ లక్ష విరా ళాన్ని అందజేశారు. పెద కాకాని శ్రీ దుర్గా మల్లే శ్వర స్వామి వారి దేవస్థానంలో ఐరన్ క్యూలైన్లు తయారీకి గుంటూరుకు చెందిన గూడూరు రామకృష్ణ, రమాదేవి దంప తులు రూ.లక్ష రూపాయలు విరాళమును అందించారని. దానిని ఐరన్ గ్రిల్స్ తయారు చేసే కార్మికులకు అందించినట్లు సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ .శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. దాతలను ఆయన ప్రత్యేకంగా అభి నందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు మరింత సహాయ సహకారాలు అందించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

'నాపై ఆరోపణలు నిరాధారం'

ప్రజాశక్తి - తాడికొండ

తనపై వచ్చిన అవినీతి లంచాల ఆరోపణలు నిరాధారమైనవని సోమవారం ఎంఈఓ తెనాలి ఇందిరా తెలిపారు.తాడికొండ ఏ ఏ పాఠశాలలో కొలికిపూడి ఆశీర్వాదం వంట మనిషిగా పనిచేస్తోందని అదే పాఠశాలలో చలివేంద్రం రమాదేవి హెల్పర్ గా చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో రమాదేవిని వంట మనిషిగాను ఆశీర్వాదమును హెల్పర్గా నియమించటం జరిగిందన్నారు. లంచాలు తీసుకొని తన స్థానంలో రమాదేవి అనే మహిళను నియమించడం జరిగిందని ఆదివారం విలేకరుల సమావేశంలో ఆశీర్వాదం ఆరోపించింది ఈ విషయమై ఎంఈఓ ఇందిరా స్పందించారు తాను ఎవరి దగ్గర లంచాలు తీసుకోలేదని తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేశారు. వైసిపి నియోజవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి నాగరాజు ఆదేశాలతోనే రమాదేవిని వంట మనిషిగా నియమించడం జరిగిందని స్పష్టం చేశారు.

6 నుంచి ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులో భాగంగా 104 వాహనాల సంఖ్యను గణనీయంగా పెంచుతున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ తెలిపారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో సోమవారం ఆమె ఈ వాహనాలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో 104 వాహనాలు ప్రస్తుతం 672 ఉన్నాయని, కొత్తగా మరో 260 వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్టు మంత్రి తెలిపారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుతం 28 ఉండగా మరో 4 వాహనాలను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. దేశంలోనే ఒక గొప్ప ఐకానిక్ ప్రోగ్రాం లాగా కుటుంబ వైద్య విధానం ట్రయిల్ రన్‌ను సిఎం గత నవంబర్‌లో ప్రారంభించారని, ఈ ట్రయిల్ రన్‌లో భాగంగా 14 రకాల పరీక్షలు, 74 రకాల మందులు ప్రవేశ పెట్టామని చెప్పారు. ఏప్రిల్ 6న కుటుంబ వైద్య విధానం సిఎం జగన్ అధికారికంగా ప్రారంభిస్తారని తెలిపారు. ఈ వాహనాల ద్వారా 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాహనాలు ప్రతి గ్రామానికి వారానికి రెండు సార్లు సందర్శిస్తారని, 104 వాహనంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్యాధికారి, సిబ్బంది గ్రామాన్ని వెళ్ళినప్పుడు ఆరోగ్యకార్యకర్తలు అందుబాటులో ఉంటారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ శోభారాణి, కుటుంబ వైద్య విధానం నోడల్ ఆఫీసర్ సిహెచ్ చంద్రశేఖర్, 104 జిల్లా మేనేజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల సిడిపిఒ కార్యాలయం పరిధిలో 6 అంగన్వాడీ కార్యకర్తల పోస్టులు, నాలుగు అంగన్వాడి ఆయాల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ శ్రీవల్లి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిడిపిఒ కార్యాలయం పరిధిలోని పిడుగురాళ్ల పట్టణంలోని జమున స్కూల్ ప్రాంతంలో అంగన్వాడీ కార్యకర్త ఎస్సీ కేటగిరిలో ఒకటి, పిడుగురాళ్ల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జనరల్ కేటగిరీలో ఒకటి, మాచవరం మండలం కొత్తపాలెంలో బీసీ ప్రాంతంలో జనరల్ కేటగిరీలో ఒకటి, పిన్నెల్లి బీసీ కాలనీలో బీసీ-ఎ కేటగిరీలో ఒకటి, దాచేపల్లి మండలం మాదినపాడులో ఎస్సీ కేటగిరీలో ఒకటి, పెదగార్లపాడులో జనరల్ కేటగిరిలో ఒకటి అంగన్వాడీ పోస్టును భర్తీ చేస్తామని తెలిపారు. ఆయాల పోస్టులకు సంబంధించి పిడుగురాళ్ల మండలంలోని జూలకల్లులో ఎస్సీ కేటగిరిలో ఒకటి, కోనంకిలో జనరల్ కేటగిరీలో ఒకటి, దాచేపల్లి మండలం ముత్యాలంపాడులో జనరల్ కేటగిరీలో ఒకటి, దాచేపల్లిలోని బ్యాంక్ బజారులో జనరల్ కేటగిరీలో ఒక పోస్టును భర్తీ చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త పోస్టు కోసం దరఖాస్తు చేసుకునేవారు 21 జూలై 2023 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్లలోపువారు అర్హులని, 10వ తరగతి ఉత్తీర్ణలై ఉండాలని తెలిపారు. ఆయాల పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణులై 21 జూలై 2023 నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్లలోపవారై ఉండాలని తెలిపారు. దరఖాస్తులను వచ్చేనెల 4వ తేదీలోపు పిడుగురాళ్ల పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

నేడు బహుజన న్యాయవాదుల సమ్మేళనం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

బహుజన న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవాడలో మంగళవారం నిర్వహించనున్నట్లు జై భీం భారత్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యుదయ, సమసమాజం స్థాపనలో న్యాయవాదుల పాత్ర కీలకమని, ప్రస్తుతం మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బహుజన న్యాయవాదులు ఏకం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో ఏపి హైకోర్టు కమిటీ ఆధ్వర్యంలో సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ తరలిరావాలని కోరారు.

'వైసిపి హైడ్రామాలు'

ప్రజాశక్తి-మంగళగిరి

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని వైసిపి ప్రభుత్వం హై డ్రామాలు ఆడుతుందని నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు వై భాగ్య రావు సోమవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ తెలిపారు. 2019 ఫిబ్రవరి 6వ తేదీన ఆనాటి టిడిపి ప్రభుత్వం దళిత క్రైస్తవులను ఎస్సీ హెూదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని అన్నారు. కేంద్రానికి కూడా పంపడం జరిగిందని అన్నారు. అదే బిల్లును మళ్ళీ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్లుగా తెలిపారు. దీనిని బట్టి వైసీపీ హైడ్రామాలు ఆడుతుందని విమర్శించారు. దళితులకు న్యాయం జరిగేది టిడిపి హయాంలోని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ నాయకులు వి మైనర్ బాబు, ఎం వెంకట్, వై రాజేష్ , దిడ్ల సత్యానందం పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

విద్యతోనే దేన్నైనా సాధించవచ్చని ఎమ్మెల్యే శివ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. స్థానిక ఎఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 2022-2023 విద్యా సంవత్సరంలో ఆఖరి ఏడాది చదువుతున్న బిఎస్సీ, బికాం, బిసిఎ గ్రూపుల 169 మంది డిగ్రీ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. విశాఖపట్నానికి చెందిన ప్రముఖ ఇంఎరియల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ (ఐఇసిఇ) సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియా మకాలలో అర్హత సాధించిన విద్యార్థులను గుర్తించి రూ 2.4 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగ అవకాశాలు



కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థి దశనుంచి మంచి నడవడికను అలవర్చుకున్నవారు సమాజంలో ఉన్నతంగా ఎదగ గలరని శివకుమార్ అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి వృత్తి నైపుణ్య విద్యలో ప్రతిభ కనబర్చిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మిర్చి రైతు కంట కారం

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లింది. పూర్తిస్థాయిలో అప్పుడే వర్షాలకు దెబ్బతిన్న సరుకు రాకపోయినా వ్యాపారులు ముందుగానే సిండికేటై ధరలను తగ్గిస్తున్నారనే విమర్శలున్నాయి. అకాల వర్షాలు వారం రోజులుగా కొనసాగుతున్నాయి. నిత్యం ఎదో ఒక ప్రాంతంలో ఒక మోస్తరు నుంచిభారీ వర్షం కురుస్తోంది. దీంతో మిర్చి రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

సోమవారం గుంటూరు యార్డుకు 92,254 టిక్కీలు రాగా పాతనిల్వలతో కలిపి 89,659 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 82,011 టిక్కీలు నిల్వ ఉన్నాయి. గత వారం కంటే కొన్ని వెరైటీలకు ధరలు తగ్గగా మరికొన్ని వెరైటీల ధరలు నిలకడగా ఉన్నాయి. 334 రకం కనిష్ట ధర క్వింటాళ్ రూ.9 వేలు, గరిష్ట ధర రూ.24 వేలు, నెంబరు 5 రకం కనిష్ట ధర రూ.11,500, గరిష్టం రూ.23,500 ధర కాగా, 273 రకం కనిష్టం రూ.10,500, గరిష్టం రూ.22 వేలు, 341 రకం కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.24,500, 4884 రకం కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.20,500, సూపర్ 10 రకం కనిష్టం రూ.18 వేలు, గరిష్టం రూ.22 వేలు ధరలు లభించాయని యార్డు అధికారులు వెల్లడించారు. మేలు రకాలైన తేజ క్వింటాళ్ కనిష్టం రూ.9 వేలు, గరిష్టం రూ.24 వేలు, బాడిగ రకం కనిష్టం రూ.11,500, గరిష్టం రూ.27 వేలు, దేవనూరు డీలక్సు కనిష్టం రూ.13 వేలు, గరిష్టం రూ.23,500 లభించాయి. గత వారంలో కంటే పలు వెరయిటీల్లో క్వింటాలుకు రూ.వెయ్యి నుంచి రూ.2వేల వరకు తగ్గాయి. ఈ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపారులు చెబుతున్నారు. కారం కోసం వినియోగించే మిర్చి డ్రై అయి ఉండాలని, నాణ్యతగా ఉండాలని అంటున్నారు.

కొలిక్కిరాని సిటీ కేబుల్ ప్రసారాలు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వ హయాంలో గుంటూరుతో సహా వివిధ పట్టణాల్లో అప్పట్లో ఉన్న కేబుల్ ఆపరేటర్లను తొలగించి వారిపై పోలీసు కేసులు పెట్టించి తన గుత్తాధిపత్యాన్ని పెంచుకుందని వైసిపి నేతలు చెబుతున్నారు. ఇందుకు ప్రతిగా సిటీ కేబుల్ కనెక్షన్ల స్థానంలో తమ కనెక్షన్లు తీసుకునేలా వినియోగదారులకు పలు ఆఫర్లుకూడా ఇస్తున్నారు. సెట్ అప్ బాక్సులను ఉచితంగా ఇస్తామని, మా కనెక్షన్లు తీసుకోవాలని వైసిపి నాయకుల అనుచరులు ఇళ్ల వెంబడి తిరుగుతున్నారు. స్టే ఉత్తర్వులున్నా విద్యుత్ అధికారులు తమవైర్లను తొలగించారని సిటీకేబుల్ కనెక్షన్లు ఇస్తున్న పలువురు ఆపరేటర్లు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విద్యుత్ అధికారుల చర్యలపై ఆపరేటర్లు, సిటీ కేబుల్ యాజమాన్యాలు హైకోర్టులో సోమవారం కోర్టు దిక్కరణ పిటీషన్లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లపై బుధవారం విచారణ జరగనున్నట్టు న్యాయవాదులు చెప్పారని ఆపరేటర్లు తెలిపారు.

గత శనివారం నుంచి నిలిచిపోయిన కేబుల్ ప్రసారాలను తమసొంత నెట్ వర్కుల ద్వారా పునరుద్ధరించేందుకు వివిధ కంపెనీల నెట్ వర్కుల నిర్వాహకులు రంగ ప్రవేశం చేశారు. దీనిని అడ్డుకునేందుకు ఆపరేటర్లు ప్రతిపక్ష పార్టీల మద్దతు కోరుతున్నారు. ఇప్పటి వరకు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ అంశంపై స్పందించలేదు. ఈ నేపథ్యంలో కేబుల్ రంగం విస్తరణలో దూసుకుపోతున్న నగర డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు తన నెట్ వర్కును విస్తరింపజేసుకోవడానికి విద్యుత్ అధికారుల ద్వారా తమ కేబుల్ వైర్లను తొలగింప చేశారని సిటీకేబుల్ ఆపరేటర్లు చెబుతున్నారు. గుంటూరుకు 15 కిలో మీటర్ల పరిధిలో సిటీ కేబుల్ కనెక్షన్ దారులకు కేబుల్ ప్రసారాలు నిలిచి ప్రజలు అసౌర్యానికి గురవుతున్నారు.



రేషన్ డీలర్ కనకదుర్గ కన్నుమూత



ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో రేషన్ డీలర్‌గా అందరికీ సుపరిచితురాలు అయిన పెనుమత్స కనకదుర్గ (52) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతిచెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. కనకదుర్గ మృతిపట్ల సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి తాడేపల్లి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, గంజి శ్రీనివాసరావు, బిట్రా రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ

క్లీనర్ మృతి - డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల : పంట పొలాల్లోకి లారీ దూసుకెళ్ళి క్లీనర్ మృతి చెందిన ఘటన మండలంలోని కామేపల్లి గ్రామం శివారు ప్రాంతంలో సోమవారం తెల్లవారు జామను చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు నుండి హైదరాబాద్‌కు బోగ్గు లోడుతో వెళుతున్న లారీ పిడుగురాళ్ళ మండలం కామేపల్లి గ్రామ శివారు ప్రాంతం వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వలన లారీ పంట పొలాల్లోకి దూసుకెళ్ళిందని ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ భిక్షం (53)మృతి చెందాడని డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలం వద్దకు వచ్చి పరిశీలించి మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని జానపాడు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గి గ్రామానికి చెందిన మల్లికార్జునరావు వృత్తి రీత్యా కందుల వ్యాపారం చేస్తుంటాడని కందులు కొనుగోలు చేసేందుకు పిడుగురాళ్ళ వైపు వెళ్తుండగా భార్య సూరె అన్నపూర్ణ పిడుగురాళ్ళలో పట్టణంలో నివాసం ఉంటన్న తన తల్లి ఇంటి వద్ద తనను దించి వెళ్ళామని కోరగా దీంతో భర్త మరియు అన్నపూర్ణ ద్విచక్ర వాహనంపై పిడుగురాళ్ళకు బయలు దేరారు. జానపాడు గ్రామ సమీపంలోని ఈద్గా వద్దకు రాగానే ద్విచక్ర వాహానాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సూరె అన్నపూర్ణ(28) క్రిందకు పడిపోయిందని తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందించా రని కొద్దిసేపటికి అన్నపూర్ణ మృతిచెందినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు. మల్లికార్జున రావు, అన్నపూర్ణమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు.

ఊడిన స్కూటర్ చక్రం... ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని డోలాస్ నగర్ దాటిన తరువాత మంగళగిరి- విజయవాడ పాత జాతీయ రహదారిపై మంగళగిరి వైపు నుంచి విజయవాడ వస్తున్న ద్విచక్ర వాహనం వెనుక చక్రం ఊడిపోయింది. దీంతో బైక్ మీద వెళ్తున్న ఇద్దరు కిందపడిపోయారు. వారికి తీవ్ర గాయాల య్యాయి. వెనుక నుంచి భారీ వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..
I.P 55/2022

Between:-
ముటుకూరి ఏడుకొండలు s/o వెంకటేశ్వర్లు,
సాంబశివ నగర్ చిలకలూరిపేట పల్నాడు జిల్లా
... పిటిషనర్

మరియు
1) భీమిశెట్టి శ్యాంబాబు తండ్రి కోదండరామయ్య విష్ణుకుండి నగర్ 2-45/7 వినుకొండ, వినుకొండ మండలం పల్నాడు జిల్లా.
2) బొప్పూడి నిర్మల w/o శ్రీనివాసరావు (late) వార్డెన్ లేడీస్ హాస్టల్, ఎస్ఎస్ఎన్ కళాశాల నరసరావుపేట, పల్నాడు జిల్లా.
3) చిరుమామిళ్ల కోటేశ్వరరావు s/o వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి బ్రిక్స్, H.No 7/32A కారంపూడి రోడ్డు, వినుకొండ, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా.
4) బోర్ల మస్తాన్‌రావు S/o సుబ్బారావు (ఎంప్లాయ్) వాసవి డిగ్రీ కళాశాల, రామిరెడ్డిపేట, నరసరావుపేట, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.
5) గారపాటి రామమోహనరావు s/o రామకృష్ణారావు, ప్లాట్ నెం.502, సాయి టవర్స్, సాంబశివనగర్, చిలకలూరిపేట, చిలకలూరిపేట మండలం పల్నాడు జిల్లా.
6) దేవిశెట్టి జగదీష్ s/o కోటేశ్వరరావు C/o లక్ష్మీ గణేష్ మెడికల్ స్టోర్స్, విజయ బ్యాంక్ దగ్గర,చిలకలూరిపేట, చిలకలూరిపేట మండలం,పల్నాడు జిల్లా.
7) అఫీషియల్ రిసీవర్ నగరంపాలెం, జిల్లా కోర్టు భవనములు, గుంటూరు.

పై నెం. ఐపి లోని పిటిషనర్ తనను ఇంసాల్వేన్టుగా డిక్లిర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున సదరు పిటిషన్ పై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసిందిగా కోరుతూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీస్ నిమిత్తం 29-03-2023న వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10:30 గం.ని లకు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియ జేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడును.

వాయిదా:29-03-2023

దుగ్గరాజు అనంతరామయ్య,
ఎల్.రవికుమార్,
పిటిషనర్ తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో మురికినీరు

ప్రజాశక్తి-తాడేపల్లి



ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో ప్రభుత్వ ట్యాపుల ద్వారా వస్తున్న మంచినీరు మురికినీరుగా వస్తుంది. దీంతో మంచినీరు గుక్క గొంతులో దిగాలంటే గరళం తాగినట్లు ఉందని స్థానికులు వాపోతున్నారు. కృష్ణానది పక్కన గుంటూరు ఛానల్ నుంచి మంచినీటిని ఈ ప్రాంతానికి సరఫరా చేస్తున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఉండవల్లికి మంచినీరు సరఫరా చేసే విషయమై నాలుగైదుసార్లు అధికారులతో సమీక్షించారు. సాండ్ ఫైజర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసి మంచినీరు సక్రమంగా అందిస్తున్నామని పదేపదే ప్రకటించారు. అయినా సోమవారం మురికినీరు రావడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామాల్లో వైరల్ జ్వరాలు తీవ్రంగా ఉండటంతో కలుషిత నీరు రావడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక సిపిఎం నాయకులు ప్రజలతో కలిసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కోటేశ్వరరావు, ఎస్.ఇమ్మానుయేలురాజు, కంచర్ల శేషయ్య, స్థానికులు పి.భాస్కరరావు, ఎం.హేమలత, ఎస్.జయరాజు, కె.మురళి, ఎల్.సందీప్, పి.రాంబాబు, ఎస్.అన్నమ్మ, లాజర్ పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	92,254
మిర్చి ఎగుమతి	:	89,659
మిర్చి నిల్వ	:	82,011

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 24,000
నెం.5	11,500 - 23,500
273	10,500 - 22,000
341	10,500 - 24,500
4884	20,500 - 20,500
సూపర్ 10	18,500 - 22,000
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,000
బడిగి	11,500 - 27,000
దేవనూరు డీలక్స్	13,000 - 23,500
తాలుకాయలు	5,000 - 13,500

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో:: గుంటూరు
G.W.O.P.No: 789/ 2022

బిట్వీన్::
చీడిపూడి విజయలక్ష్మి .... పిటిషనర్
మరియు
కంకర సోమశేఖర రెడ్డి .... రెస్పాండెంట్

టు,
కంకర సోమశేఖర రెడ్డి, తండ్రి ఆంజనేయప్రసాదరెడ్డి, హిందు, వయసు 34 సం., డాక్టరు, మేనేజింగ్ డైరెక్టర్, తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరువారితోట, ఓల్డ్ కబ్ రోడ్, గుంటూరు పోస్ట్,

పై నెంబరు O.P. లోని పిటిషనర్ తనను, తన మనవరాలైన మైనర్ అయినటువంటి యుక్తశ్రీ కి గార్డియన్‌గా అపాయింట్ చేయమని కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఈ నెంబరు కేసు ది:20-04-2023 తేదీకి మీకు నోటిసు నిమిత్తముగా వాయిదా ఉన్నది. కావున మీరు ఆ రోజున అనగా ది:20-04-2023వ తేదీ ఉదయం గం. 10:30 ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ లేదా అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపనులు తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:20-04-2023

యడ్లపల్లి ప్రసాద్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
1వలైను కొరిటెపాడు, గుంటూరు.
సెల్: 9848710125

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:1246 / 2021

Between:
State Bank of India, SMEC ,Guntur,
Rep.by its Chief Manager ...Plaintiff
AND
M/s.Phanindra Fashions, Rep.by its
Prop.Kanumarlapudi Aruna ...Defendant

To,
M/s.Phanindra Fashions, Rep.by its
Prop.Kanumarlapudi Aruna R/o.# 5-3-7,
2/2 Brodiepet, Guntur-522002

పై నెంబరు దావాని వాది అయిన బ్యాంకు వారు వారికి రావలసిన బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:21-04-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది:21-04-2023

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు,
సెల్: 9849084816

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
I.P 18/ 2021

Between:-
గరికపాటి హనుమంతరావు S/o వెంకటేశ్వర్లు(లేట్) D.No 1-1.. మెయిన్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ వద్ద, ముప్పాళ్ల గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లా, వినుకొండ జె.సి జె.సి. ..పిటిషనర్.

V/S

దండే ప్రకాష్ రావు మరియు 21 మంది ఇతరులు ...రెస్పాండెంట్లు.

R16) ఉడుముల కోటేశ్వరి W/o బ్రహ్మానంద రెడ్డి, టైనీ టాట్స్ స్కూల్ టీచర్, ఎన్జీవో కాలనీ, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.
R17) షేక్ షకీలా W/o ఖాజా ముస్లిం, టైనీ టాట్స్ స్కూల్ టీచర్, ఎన్జీవో కాలనీ, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.
R20) గరికపాటి బుచ్చారావు S/o అచ్చయ్య, పౌల్ట్రీ వ్యాపారం, GBR చికెన్ సెంటర్, నవయుగ రెస్టారెంట్ దగ్గర, వినుకొండ రోడ్, నరసరావుపేట పట్టణం & మండలం, పల్నాడు జిల్లా.

సదరు పై నెంబర్ పిటిషన్ లోని పిటిషనర్ తనను ఇంసాల్వెంటుగా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్స్ పై ఐపి దాఖలు చేసి ఉన్నారు. సదరు కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం తెలియజేయడమైనది. 10-04-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

వాయిదా తేదీ. 10-04-2023.

ఇట్లు.
బొల్లా సురేష్,
పిటిషనర్ తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడుజిల్లా.
Cell.No:-9676765777.

వడ్డీ రాయితీతో పన్ను చెల్లింపునకు 4 రోజులే గడువు

ప్రజాశక్తి-గుంటూరు: ఏక మొత్తంగా ఆస్తి, ఖాళీ స్థల పన్నులు చెల్లిస్తే, వాటిపై ఉన్న వడ్డీని మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, మరో 4 రోజుల్లో గడువు ముగుస్తుందని, కావున భవన యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్చిలోగా పన్నులు చెల్లించకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుండి వడ్డీ కలిసి చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్డులోని 148 వార్డ్ సచివాలయాల్లోనూ క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తాయన్నారు.

IN THE COURT OF THE HONOURABLE ADDL. SENIOR CIVIL JUDGE: NARASARAOPET
Insolvent Petition No. 41 OF 2022

Between:
Bogala Rama Krishna Reddy S/o.Subba Reddy, Hindu, aged about 69 years, R/o.D.No.2-409, Near Government ElementarySchool, Saibaba Road, Nagulavaram, Vinukonda Mandal, Panadu District, Vinukonda JCJC. ...Petitioner

And

1.Somu Chouda Reddy, S/o. Choudareddy, Hindu, aged about36 yers, R/o.D.No.2-428, Nagulavaram Village, Vinukonda Mandal, Palnadu District , Vinukonda JCJC.
2. Somu Venkata Lakshamma, W/o.Choudareddy, Hindu, aged about 66 years, R/o.D.No.2-428, Nagulavaram
3. Amrutaluri Nageswara Rao,s/o Koteswara Rao, Hindu, aged about 48 years, Cultivation, R/o.D.No.2-281,Saibaba Bazaar, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
4. Chedella Satyanarayana, S/o.Venkateswarlu, Hindu, aged about 57 years, R/o.D.No.2-73, Near High School, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
5. Chedella Sesha Rao, S/o.Venkata Ramaiah, Hindu, aged about 69 years, Vysya Bazaar, Vinukonda Post and Mandal, Panadu District
6. Bijja Venkateswara Reddy, s/o. Gurava Reddy, Hindu, aged about 46 years, R/o.D.No.2-445, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
7. Naguru Yerukala Reddy, s/o. Konda Reddy, Hindu, aged about 57 years, R/o.D.No.2-444, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
8. Cherapureddy Adi Reddy, son of Ramireddy, Hindu, aged about 44 years, R/o.D.No.2-279B, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
9. Lakkireddy Venkateswara Reddy,S/o. Chenna Reddy, Hindu, aged about 44 years, R/o. Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
10. Karnati Chandrasekhara Reddy, s/o. Atchi Reddy, Hindu, aged about 46 years, R/o. D.No.2-261B, O.C. Colony, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
11. Musunuri Koteswara Rao, son of Kotaiah, Hindu, aged about 42 years, R/o.D.No.2-348, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
12. Lakkireddy Koti Reddy, son of Channa Reddy, Hindu, aged about 41 years, R/o. 2-502, K. Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
13. Koyyala Hanumantha Rao, son of Narasaiah, Hindu, aged about 68 years, R/o. Door No.2-341, K.Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
14. Jinugu Adilakshamma, wife of Pedda Subba Reddy, Hindu, aged about 57 years, O.C. Colony, Nagulavaram Village, Vinukonda Mandal, Palnadu District, Vinukonda JCJC.
15. Avula Srinivasula Reddy, s/o. Venkateswara Reddy, Hindu, aged about 31 years,R/o.D.No.2-377, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
16. Somu Dasaradha Ramireddy, S/o. Bali Reddy, Hindu, aged about 51 years, R/o.D.No.2-36, OC Colony, Nagulavaram Village, Vinukonda Mandal, Palnadu District, Vinukonda JCJC.
17. Singamreddy Krishna Reddy, s/o. Kotireddy, Hindu, aged about 45 years, R/o.D.No.2-4, Nagulavaram Village, Vinukonda Mandal, PalnaduDistrict, Vinukonda JCJC.
18. Official Receiver, Dist. Court Compund, Guntur.
....Respondents /Creditors

పై నెంబరు పిటీషనర్ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్‌పై ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టువారి ఎదుట 4-4-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా కోర్టువారి ఉత్తర్వులతో యిందుమూలంగా తెలియపర్చుటమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

Y.Seetha Rami Reddy,
Advocate & Notary,
Bank Street, Arundelpet,
Narasaraopet- 522 601.



కలెక్టర్స్ ట్రోఫీ నియోజకవర్గ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా కలెక్టర్స్ ట్రోఫీ సత్తెనపల్లి నియోజకవర్గ పురుషుల క్రికెట్ జట్టు ఎంపికలు మండలంలోని నందిగామ జెడ్పి పాఠశాలలో సోమవారం నిర్వహించారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా బి.అనీల్ దత్త నాయక్, కోచ్ గంపా శ్రీను వ్యవహరించారు.ఎంపికైనవారు మంగళ, బుధవారాల్లో జిల్లాకేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి లాకు పిచ్చయ్య తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.సోమనాథ్, ప్రగతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.శివరామకృష్ణ, ఎన్.భాస్కరరావు పాల్గొన్నారు.

నియోజకవర్గ జట్టు : ఎం.హరిబాబు (కెప్టెన్), షేక్.బాజి (వైస్ కెప్టెన్), ఎం.గురవయ్య, ఎం.నవీన్, ఎం.అశోక్, జి.వంశీ, వి.దుర్గా, పి.వంశీ, పి.మూర్తి, సిహెచ్. మహేంద్ర కుమార్, ఎం.ఆదినారాయణ, పి.శివశంకర్, జె.నవీన్, బి.రాంబాబు, వై.చిరంజీవి, ఎస్.గోపీనాథ్.



చలోఢిల్లీ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న చలోఢిల్లీ కార్యక్రమానికి కార్మికులంతా తరలిరావాలని భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక విజయ బ్యాంకు సెంటర్లో భవనిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు. వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న క్లైముల పరిహారం కార్మికులకు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం దారిమళ్లించిన రూ.2500 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆర్.పురుషోత్తం, సిహెచ్.భాస్కర్, జి.రామయ్య, ఎస్‌కె.జానీబాష, పి.కోటేశ్వరరావు, జి.రవి పాల్గొన్నారు.

క్రిస్టియన్ పేటలో కరపత్రాలను పంపిణీ చేశారు. సిఐటియు సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి ఎం.హరిపోతురాజు మాట్లాడారు. పెట్రోలు, డీజిల్ గ్యాస్ ధరలను కేంద్రం విపరీతంగా పెంచిందని, దేశ సంపాదను అదాని, అంబానీల వశం చేస్తోందని, మండిపడ్డారు. ప్రశ్నించిన వారిపై నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.



ప్రజా సమస్యల పట్ల జవాబుదారీగా ఉండాలి

- స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు
- అధికారులకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లాలో నిర్వహిస్తున్న గ్రామోదయం కార్యక్రమానికి వస్తున్న అర్జీలను పరిష్కరించి ప్రజలకు జవాబుదారిగా ఉండాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో ప్రజల నుండి ఫిర్యాదులను కలెక్టర్‌తోపాటు జెసి ఎ.శ్యామ్‌ప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు స్వీకరించారు. ఫిర్యాదుల్లో భూ సమస్యలు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, ఉద్యోగ, ఉపాధి, రుణాలు, మౌలిక వసతులుకు సంబంధించినవి 50 వినతులున్నాయి. ఆయా వినుతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇదిలా ఉండగా ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు పరిశీలించి, వారికి వెంటనే పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమస్యలతో వచ్చే వారిని పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దన్నారు. వేసవిలో తరచుగా వచ్చే విద్యుత్తు సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్తు సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు సంబంధిత శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌కు గానీ, విద్యుత్తు శాఖ ఇ.ఇలకు ఫోన్ : 9440812261కు గాని, టోల్ ఫ్రీ నంబరు 1912కు గానీ సంప్రదించాలన్నారు. ఇదిలా ఉండగా స్పందన కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలకు పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరఫున భోజనం ఏర్పాటు చేసిన దాత కూరపాటి పూర్ణచంద్రరావు, అత్తులూరి అయ్యప్పను జిల్లా కలెక్టర్ అభినందించారు.

మూడేళ్లయినా పెళ్లికానుక రాలేదు



2019లో తన పెద్ద కుమార్తెకు వివాహం చేసి పెళ్లి కానుక దరఖాస్తు పెట్టుకున్నా తమకు నగదు రాలేదని అమరావతి మండలం అత్తలూరుకు చెందిన బంకా రాజేంద్రప్రసాద్ ఫిర్యాదు చేశారు. తన తర్వాత దరఖాస్తు చేసుకున్న వారికి నగదు వచ్చాయని, రాజకీయ కారణాల నేపథ్యంలో తనకు నగదు రాకుండా చేశారని చెప్పారు. సంబంధిత కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కుమార్తె పెళ్లి కోసం ఇల్లు తాకట్టు పెట్టానని, వడ్డీలు పెరిగి అప్పులు ఎక్కువైపోతున్నాయని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

అన్యాయంగా తొలగించారు



2008 నుండి గ్రామంలో రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న తనను రాజకీయ వేధింపుల్లో భాగంగా తొలగించారని రొంపిచర్ల మండలం మరిచెట్టుపాలేనికి చెందిన మొలతాటి జయమ్మ ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన మహిళను నియమించి 2019లో తనను తొలగించారని, అప్పటి నుండి ఇప్పటి వరకు అధికారులకు అనేకసార్లు విన్నవించినా న్యాయం చేయలేదని అన్నారు. గత స్పందనలో తాను ఫిర్యాదు చేయగా పరిష్కరించాలని డిఎం అండ్ హెచ్‌ఒకు జిల్లా కలెక్టర్ ఆదేశించారని, అయినా న్యాయం దక్కలేదని అన్నారు.

పొలాన్ని మరిది కాజేశాడు

తన భర్త తండ్రి అయిన తూమాటి కృష్ణమూర్తిని ఆయన జీవితాంతం తాను చూశానని, ఆయనపేరుతో ఉన్న 1.02 ఎకరాలను అతని మరణానంతరం తనకు దక్కేలా వీలునామా రాశాడని దాచేపల్లి మండలం మాదినపాడుకు చెందిన తూమాటి అనూష తెలిపారు. ఆయన మరణానంతరం ఆ భూమిని భర్త సోదరుడు కాజేయాలని చూస్తున్నాడని, ఇందుకోసం విఆర్‌ఒకు డబ్బు ఆశ చూపి అతని సహాయంతో భూమిలో హద్దులు వేశారని తెలిపారు. దీనిపై విఆర్‌ఒను ప్రశ్నించగా కోర్టులో తేల్చుకోవాలంటూ సలహా ఇస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోరారు.



50 ఎకరాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు

పలు సమ్యలపై జిల్లా కలెక్టర్‌కు టిడిపి నియోజవకర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్పందనలో విన్నవించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలని, అక్రమ మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట అరవిందబాబు మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చే సమయంలో కురిసిన అకాల వర్షానికి కలిగిన నష్టాన్ని అంచనా వేయడంలో అధికారుల మినమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ చేయకుండా అధికారులు పంట నష్టం పై తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. వైసిపి రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు ఎత్తి వేసి, రైతు భరోసా పథకం కింద కేంద్రం ఇచ్చిన రూ.2 వేల రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే అనుచరుల మైనింగ్ మాఫియాకు అడ్డు అదుపు లేదని రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలెంలో పవర్ గ్రిడ్ సమీపంలో 50 ఎకరాల్లో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వుతున్నారని ఆరోపించారు. తుంగపాడు, వడ్లమూడివారిపాలెం, ములకలూరు, కోటప్పకొండ ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ చేస్తూ రూ.వందల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న షాపులను బలవంతంగా తొలగించడం దుర్మార్గమన్నారు. ఈ షాపులు కాసు బ్రహ్మానందరెడ్డి హయాం నుండి ఉన్నాయని, వారు షాపులు నిర్మించుకొని జీవనోపాధి సాగిస్తున్నారని ఆర్టీసీ, మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి కనుసన్నల్లో బలవంతంగా ఖాళీ చేయించడం బాధాకరమన్నారు. వారికి ముద్ర లోన్ ద్వారా అప్పులు ఇప్పించి తోపుడు బండ్ల వ్యాపారానికి సహాయం అందించాలన్నారు. కలెక్టర్ ప్రతిపక్ష నాయకులకు గౌరవం ఇస్తున్నారని, చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో టిడిపి నాయకులు కె.బ్రహ్మయ్య, బి.విశ్వేశ్వరరావు, జి.సురేష్, ఎం.శివకోటి, కె.రమేష్ ఉన్నారు.



పంట నష్టపరిహారం ఇవ్వండి

అకాల వర్షాలకు పంట నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరాకు రూ. 50 వేలు, ఇతర పంటలకు రూ.25 వేలు చొప్పున తక్షణ సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి స్పందనలో వినతిపత్రం ఇచ్చారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎ.గోపాలరావు మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల ప్రధానంగా మిర్చి, మొక్కజొన్న, పెసర, కంది, మినుము లాంటి పంటలు, అరటి, బొప్పాయి, మామిడి లాంటి పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మిర్చికి మూడేళ్లుగా తామర పురుగు, ఇతర తెగుళ్ల కారణంగా దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులు పీకల్లోతు అప్పుల్లో మునిగిపోయారని, ఈ చివర్లో వచ్చిన కాస్తంత పంటను కూడా కళ్లాల్లో ఆరబెట్టుకుంటే వానకు తడిసిందని చెప్పారు. పంటను కప్పడానికి కనీసం టార్పాలిన్, శిలికాన్ పట్టాలిచ్చి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుండి అప్పులు తెచ్చి, పంట సాగు చేస్తే ఇటువంటి ప్రకృతి విపత్తులతో నష్టపోతున్న రైతుల ఆవేదన వర్ణనాతీతమన్నారు. రైతు భరోసా కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయన్నారు. ఏడాదికి రూ.7500 ఇచ్చి రైతుల జీవితాలు బాగు చేస్తామని చెప్పే మాటలు బూటకమన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు అధికారుల మొక్కుబడి పర్యటనలు, ఉచిత సలహాలు తప్ప ఆచరణలో రైతుకు ఏ విధంగా ఉపయోగపడవని మండిపడ్డారు. ఇప్పటికైనా రైతు భరోసా కేంద్రాల ద్వారా పంట నష్టం అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు రైతులు బి.శ్రీను, జి.పెద్దసాంబయ్య, ఐ.కోటేశ్వరరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

3.70 లక్షల ఎకరాల్లో భూ రీసర్వే పూర్తి

భూముల రిజిస్ట్రేషన్లు ప్రారంభం : పల్నాడు జిల్లా జెసి

ప్రజాశక్తి-ఈపూరు

పల్నాడు జిల్లాలో మొదటి దశలో 70 గ్రామాల్లో, రెండో దశలో 34 గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తి చేసి భూ హక్కు పత్రాలు అందజేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన ఈపూరులోని తహశీల్దార్ కార్యాలయానికి సోమవారం వచ్చిన ఆయన పలు అంశాలపై అధికారులతో సమీక్షించారు. వెబ్ ల్యాండ్ నమోదు పూర్తయిన 12 గ్రామాల్లో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. రీ సర్వే పూర్తయిన మిగిలిన గ్రామాల్లో వెబ్ లాండ్ నమోదు జరుగుతోందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో 3.70 లక్షల ఎకరాల్లో భూ రీసర్వే చేసినట్లు తెలిపారు. ఈపూరు మండలంలోని రీసర్వే పూర్తయిన వనికుంట గ్రామంలో భూ హక్కు పత్రాలు పంపిణీ చేయకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే పంపిణీ చేయాలని తహసీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్‌ను జెసి శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు.



అధికారులతో సమావేశమైన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

బిజెపి విధానాలను నిరసిస్తూ చలోఢిల్లీ



నిడమర్రులో పోస్టర్ ఆవిష్కరణలో ఎం రవి, భాగ్యరాజు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఏప్రిల్ 5వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు సోమవారం నగరంలోని బి.ఆర్ స్టేడియం, మంగళగిరి రోడ్డు, నందివెలుగు రోడ్డులోని ఆటో స్టాండ్‌లలో కరపత్రాలు పంపిణీ చేశారు.కేంద్రం చేసిన మోటారు వాహన చట్ట సవరణకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జిఒ 21 విడుదల చేసిందని, దీని వల్ల రవాణా కార్మికులకు తీవ్రమైన భారాలు పడుతున్నాయన్నారు. మరోవైపు పెట్రో, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. రవాణా రంగాన్ని కాపాడుకోవటానికి కార్మికులు ఐక్యం కావాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు గుంటూరు తూర్పు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి గండికోట శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

:రైతులు దాదాపుగా 150 రకాల పంటలు పండిస్తుంటే కేవలం 22 రకాల పంటలకు మాత్రమే గిట్టుబాటు ధర ప్రకటించి, దానిని కూడా అమలు చేయలేకపోవడం దారుణమని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలకా శివసాంబిరెడ్డి అన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కొల్లిపర మండల పరిధిలోని అత్తోట, యాదవపాలెం, దంతలూరు, మున్నంగి గ్రామాలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను రైతులకు పంచారు. కార్యక్రమంలో ఎం. సాంబశివరావు, టి శ్రీనివాసరావు, కె. కోటేశ్వరరావు, డి వెంకటేశ్వరరావు, టి కోటేశ్వరరావు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చలో ఢిల్లీ జయప్రదం చేయాలని నవులూరులో కరపత్ర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ప్రచారంలో సిఐటియు నాయకులు ఎన్ .సురేష్, నారయ్య పాల్గొన్నారు.

నిడమర్రులో పోస్టర్ ఆవిష్కరణ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీ జరగనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవి, ఎం. భాగ్యరాజు కోరారు.ఈ మేరకు చలో ఢిల్లీ పోస్టర్ ను నిడమర్రు లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధిలో వెనకబడటానికి కారణం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వ తిరోగమన విధానాలేనన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా వినాశకర విధానాలకు నిరసనగా ఢిల్లీలో జరుగుతున్న ర్యాలీ, సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కట్టెపోగు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టపోగు ప్రకాశరావు, కే వెంకటేశ్వర్లు, కే.నానయ్య, కే.బుల్లబ్బాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల :కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన జరగనున్న ఢిల్లీ మార్చ్ జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈ మనీ అప్పారావు. కోరారు. మండలం వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు సోమవారం దుగ్గిరాల నుండి జీప్ జాత ప్రారంభమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో ధరలు ఆకాశాన్ని అంటా యనీ నోట్ల రద్దు జిఎస్టి విధింపు వలన చిన్నచిన్న వ్యాపార సంస్థలు మూతపడ్డాయి అందులో పని చేసే కార్మికులు వీధిన పడ్డార ని విమర్శించారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి ఎం నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. రైతు సంఘం నాయకులు వల్లభనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో దళితులకు మైనార్టీలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మహిళ ల పై అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యేసు పాదం , శ్రీహరి ,రైతు సంఘం నాయకులు ఎన్ యోగేశ్వరరావు యువజన సంఘం నాయకులు స్వర్ణాల వెంకటరమణ పాల్గొన్నారు..



దుగ్గిరాల మండలంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు



గుంటూరులో ఆటో డ్రైవర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



కొల్లిపరలో ప్రచారం చేస్తున్న మలకా శివసాంబిరెడ్డి తదితరులు



నవులూరులో ప్రచారం

31న సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-తాడేపల్లి

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 31వ తేదీ ప్రకాష్‌నగర్ సిఐటియు కార్యాలయం నుంచి బైక్‌ర్యాలీ ప్రారంభం అవుతుందని ప్రజాసంఘాల నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, పి.కృష్ణ, ఎన్.దుర్గారావు ప్రకటించారు. సోమవారం తాడేపల్లి మేకా అమరారెడ్డిభవన్‌లో ప్రజాసంఘాల సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుల జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ బైక్‌ర్యాలీ తాడేపల్లి పట్టణంతో పాటు రూరల్ గ్రామాల్లో జరుగుతుందని అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించిన వైద్య బృందం

ప్రజాశక్తి-గుంటూరు



వైద్య బృందానికి స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు, పెన్షనర్స్ సంఘాల నాయకులు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న పోస్టాఫీసులోని వెల్‌నెస్ సెంటర్‌ను సోమవారం వైద్య విచారణ బృందం సందర్శించింది. ఈ సెంటర్ ద్వారా వైద్యసేవలు పొందుతున్న పెన్షనర్లు, ఉద్యోగులు తమ అసౌకర్యాలు తదితర సమస్యల గురించి వారికి ఫిర్యాదు చేశారు. లబ్దిదారులు ఎదుర్కొంటున్న అంశాలను ఆ బృందం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోస్టల్, ఆర్ఎంఎస్, బిఎస్ఎన్ఎల్ పెన్షనర్లు, ఉద్యోగులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ వారి దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక ఇన్‌ఛార్జి సిఎంఓ ద్వారా కనీస ఆదరణ కరువైందని, వ్యాధిగ్రస్తులు సంతృప్తికరమైన సేవలు పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రదానంగా మొదటి అంతస్తులో ఉన్న ఈ వెల్నెస్ సెంటర్‌ను గ్రౌండ్‌ఫ్లోర్ వసతి ఉన్న బిల్డింగ్‌కు మార్చాలని కోరారు. సర్వీస్ ఉద్యోగులు, పెన్షనర్స్ అసోసియేషన్ తరపున ఎఐపిఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యవసర వైద్యసేవలను దృష్టిలో ఉంచుకొని, వృద్దుల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడాలని కోరారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల తరపున వెల్నెస్ సెంటర్ అడ్వైజరీ మెంబర్ గంటా నాగేశ్వరరావు, కట్టా వెంకటేశ్వర్లు, వై.బాబూరావు, సాయిరాం, పోస్టల్ ఉద్యోగులు, పెన్షన్స్ సంఘాల నేతలు ఎం.రామకృష్ణ, సిహెచ్.విద్యాసాగర్, బి.రామారావు, సిహెచ్.హనుమంతరావు, ఎం.ఉమామహేశ్వరరావు, ఎల్.ప్రసాదరావు, ఎన్‌జి.ఘోస్, జె.రామసుబ్బయ్య తదితరులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

నాలుగో పారిశ్రామిక విప్లవమే స్మార్ట్ ఫార్మింగ్

ప్రజాశక్తి-గుంటూరు

స్మార్ట్ ఫార్మింగ్‌తో రైతులందరూ నాలుగో పారిశ్రామిక విప్లవానికి నాంది పలకాలని హైదరాబాద్‌లోని ఇక్రిశాట్ రీసెర్చ్ డెప్యూటీ డైరక్టర్ జనరల్ డాక్టర్ అరవింద్ కుమార్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ' క్లైమెట్ స్మార్ట్ అగ్రికల్చర్' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయస్థాయి సదస్సు సోమవారం ప్రారంభం అయ్యింది. సదస్సులో డాక్టర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ స్మార్ట్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయం, పశువుల ఉత్పత్తి రంగాలలో ఉద్భవించిన కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వనరులను గరిష్టంగా వినియోగించడంతో పాటు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించి అధిక దిగుబడులు, నాణ్యతను పెంచవచ్చని పేర్కొన్నారు. రైతులు యాంత్రీకరణ సహాయంతో డిజిటల్ పరిష్కారాలను వినియోగించాలన్నారు. ఐసీఏఆర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎడ్యుకేషన్, ఉదయపూర్‌లోని ఎమ్‌పీయూఏటీ మాజీ వీసీ డాక్టర్ ఎన్.ఎస్.రాథోర్ మాట్లాడుతూ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సహాయంతో పంట దిగుబడి తర్వాత దాని రక్షణ, పరిరక్షణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పంపిణీ, మార్కెటింగ్ ఎలా చేయాలో విద్యార్థులకు వివరించారు. సదస్సులో ఎన్ఐఎఫ్‌టీఈఎమ్ వీసీ డాక్టర్ సీ.వాసుదేవప్ప, హైదరాబాద్‌లోని ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ బి.శరత్‌బాబు, సీఐఎఫ్ఓఆర్- ఐసీఆర్ఏఎఫ్ డెప్యూటీ చీఫ్ డాక్టర్ మనోజ్ దబాస్, ఐసీఏఆర్ - ఐఐఓఆర్ మాజీ డైరక్టర్ డాక్టర్ కేఎస్ వరప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమం లో ఏపీ మాజీ డీజీపీ, విజ్ఞాన్ అడ్వైజర్ డాక్టర్ ఎం.మాలకొండయ్య, విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పాల్గొన్నారు.



నేడు ఆర్టీసీ డయల్ యువర్ డిపో మేనేజర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరూ గుంటూరు-2 డిపో మేనేజర్ కార్యాలయంలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్న డిపో మేనేజర్ యస్‌కె.అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున గుంటూరు, పరిసర ప్రాంతాల ప్రయాణికులు గుంటూరు-హైదరాబాద్ , గుంటూరు- తెనాలి, గుంటూరు- విజయవాడ, గుంటూరు- విశాఖపట్నం రూట్‌లలో నడుపుతున్న బస్‌ల గురించి, సిబ్బంది పనితీరు గురించి ప్రయాణీకులు 9959225421 నంబర్ కు ఫోన్ చేసి తమ సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా కోరారు.

కంటివెలుగు కింద కళ్లజోడు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

దుగ్గిరాల గ్రామానికి చెందిన 72 సంవత్సరాల జి. చెన్నయ్యకు వై.యస్.ఆర్. కంటి వెలుగు క్రింద సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో కంటి అద్దాలను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అందించారు. గత సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా తనకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు ఇవ్వాలని కోరడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య శాఖాధికారులు చెన్నయ్యకు పరీక్షలు నిర్వహించి, సరిపడ కంటి అద్దాలను సమకూర్చారు.

అరసం యువ వచన కవితా పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విశాలాంధ్ర దినపత్రిక సంయుక్తంగా యువ కవులకు 'వచన కవితా పోటీలు' నిర్వహిస్తున్నామని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్తమాన రాజకీయ సామజిక అంశాలపై 30పంక్తులకు మించని కవితలు, ఒకరు ఒకటి మాత్రమే ఏప్రిల్ 27వ తేదీలోగా పంపాలని, కవుల వయసు 30 సంవత్సరాలు మించరాదని, దళితులను, మైనార్టీలను, స్త్రీలను కించపరిచే కవితలు పంపరాదని ఆయన తెలిపారు. ప్రధమ, ద్వితీయ, తతీయ బహుమతులుగా రూ. 1500, రూ.1000, రూ.750లు అందజేస్తారని, ఎంపికైన కవితలను విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురిస్తారని అన్నారు. కవితలను ఎక్కడా ప్రచురితం కాని స్వీయ రచన అనే హామీ పత్రంతో 401, శ్రావణి రెసిడెన్సీ, 6/3 ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు-522006, సెల్ నంబర్ 9291530714 అడ్రస్‌కు పంపించాలన్నారు.

వడ్డీమాఫీ గడువు పెంచండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ గడువు ఈనెల 31వ తేదీ తో ముగిస్తున్నందున మరో పదిహేను రోజులు పాటు గడువు పెంచాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ముస్లిం జెఏ సి అధ్యక్షులు మహ్మద్ కలీం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 24వ తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ప్రస్తుతం పన్నులు బకాయిలు ఉన్న ముస్లింలతో పాటు రాష్ట్రంలోని అనేక వర్గాల పేద ప్రజలు ప్రభుత్వం ప్రకటించిన 15 రోజుల గడువు కాలంలో పన్నులు కట్టడానికి కొంతమేరకు ఇబ్బంది పడుతున్న ందున మరో 15 రోజులపాటు గడువు పెంచి వసూలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రజలకు ఊరట కలిగించాలని, బకాయి ఉన్న ఆస్తి పన్నులకు కూడ వడ్డీ మాఫీ చేసి వసూలు చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు చేయాలని సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేశారు.

పోలీస్ స్టేషన్‌కు 'పది' పరీక్షా పత్రాలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

ఏప్రిల్ మూడో తేదీ నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల ప్రశ్నా పత్రాల మొదటి సెట్టు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కు చేరాయి. రెండవ సెట్టు మంగళవారం రానున్నట్లు తెలిసింది. పోలీసులు, విద్యాశాఖ అధికారుల సమక్షంలో వీటిని భద్రపరిచారు. మండల వ్యాప్తంగా ఐదు పరీక్ష కేంద్రాలు దుగ్గిరాల బాలురు, బాలికల హై స్కూల్, రేవేంద్ర పాడు, ఈమని, పెద్దపాలెం హై స్కూల్‌లలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3 నుండి 18 తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని మండల విద్యాధికారి కె శ్రీనివాసరావు తెలిపారు. ఇన్విజిలేటర్‌కు కూడా ఫోన్ అనుమతి లేదని, చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఫోను ఉందన్నారు.

చేతులు జోడించి.. న్యాయం కోసం అర్థించి..



ఎస్పీకి సమస్యను విన్నవిస్తున్న వృద్ధుడు

ప్రజాశక్తి-నరసరావుపేట

స్పందన ఫిర్యాదులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి చెప్పారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను ఎస్పీ స్వీకరించారు. అదనపు ఎస్పీ(అడ్మిన్) జి.బిందుమాధవ్, డీఎస్పీలు విజయభాస్కరరావు, ఆదినారాయణ, రవిచంద్ర, సీఐ సుభాషిణి, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పలు సమస్యలను ఎస్పీ ఎదుట చేతులు జోడించి విన్నవించుకున్న అర్జిదార్లు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు..

భర్త పట్టించుకోవడం లేదు

పెళ్లయిన అనంతరం 3వ నెల గర్భవతిగా ఉన్న సమయంలో ఫిట్స్ వచ్చాయని, దీంతో తన భర్త తనను పుట్టింటిలో వదిలి వెళ్లాడని, బిడ్డ పుట్టి 8 నెలలు అవుతున్నా కనీసం చూడ్డానికి కూడా రాలేదని నరసరావుపేట మండలం పాలపాడుకు చెందిన లక్ష్మీభారతి... మాచర్ల మండలం పోలేపల్లికి చెందిన భర్త చల్లా వెంకటేశ్వర్లపై ఫిర్యాదు చేశారు. తమ పోషణ కోసం కూలి పని చేసుకునే తల్లిదండ్రులు అప్పులపాలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. దీనిపై తాము రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదన్నారు.

బాకీ తీర్చకుండా బెదిరింపు

10 నెలల క్రితం వలేటి పోలురాజుకు రూ.23 వేలు అప్పుగా ఇస్తే వాటిని తిరిగివ్వకపోగా బెదిరింపులకు పాల్పడుతున్నాడని యడ్లపాడు మండలం మర్రిపాలేనికి చెందిన కొమ్మూరు నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

ఇనుముకని డబ్బు తీసుకుని..

ఇంటి నిర్మాణానికి ఇనుము కొనుగోలు చేస్తానని చెప్పిన సెంట్రింగ్ మేస్త్రి రాజు రూ.2 లక్షలు తీసుకుని ఇనుము కొనుగోలు చేయకుండా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కారంపూడికి చెందిన దేవరకొండ శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.



కూతురే మోసం చేసింది

తనకు ఆరుగురు సంతానం కాగా వృద్ధురాలినైన తనను చూసుకుంటానని చెప్పి తన పెద్ద కుమార్తె నమ్మించిందని, చిలకలూరిపేటలో తన పేరిట ఉన్న రూ.లక్షల విలువైన ఇంటిని తన ప్రమేయం లేకుండా విక్రయించిందని చిలకలూరిపేట పట్టణం మద్దినగర్‌కు చెందిన తన్నీరు నారాయణమ్మ ఫిర్యాదు చేశారు. తన కుమార్తె పనివల్ల కుమారుడు కూడా ఆగ్రహానికి గురై తనను నిర్లక్ష్యం చేశాడని, పెద్ద కుమార్తెపై చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కోర్టులో తేల్చుకోవాలంటూ పోలీసులు చెబుతున్నారని అన్నారు. పెద్ద కుమార్తె నుండి తనకు న్యాయం జరిగేలా, తన సంరక్షణ బాధ్యతను కుమారుడు తీసుకునేలా చూడాలని కోరారు.



గుడిసెలను కూల్చేశారు

50 ఏళ్లకు పైగా పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఆర్ అండ్ బి స్థలంలో నివాసం ఉంటున్న 15 కుటుంబాలకు చెందిన గుడిసెలను అన్యాయంగా కూల్చారని ముప్పాళ్ల మండల కేంద్రానికి చెందిన సైదా ఫిర్యాదు చేశారు. తమ గుడిసెల వెనుక భాగంలో నివాసం ఉండే వ్యక్తే ఈ పని చేశాడని, తమకు కనీసం సమాచారమైనా ఇవ్వలేదని వాపోయారు. దీనిపై ముప్పాళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని చెప్పారు.



రిజిస్ట్రేషన్ చేయక.. డబ్బులివ్వక..

సత్తెనపల్లిలో 6 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేసేందుకు రూ.14 లక్షలకు ఒప్పందం చేసుకొని రూ.6 లక్షలు తీసుకొని అగ్రిమెంట్ రాసి 7 నెలలు గడుస్తున్నా స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడం లేదని సత్తెనపల్లి మండలం గుజ్జర్లపూడికి చెందిన పుట్టా నారాయణ ఫిర్యాదు చేశారు. ఈ అంశంలో సత్తెనపల్లికి చెందిన పసుపులేటి బ్రహ్మం కుమారుడు శివ తనను ఇబ్బంది పెడుతున్నారని, కనీసం డబ్బులైనా తిరిగి ఇవ్వడం లేదని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని దీక్ష

ప్రజాశక్తి-నరసరావుపేట



దీక్షల్లో సిపిఐ నాయకులు, కార్యకర్తలు... మద్దతు తెలుపుతున్న అరవిందబాబు

ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని స్టేషన్‌రోడ్డులో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఐ 4 దశాబ్దాలుగా పోరాడుతోందన్నారు. ప్రాజెక్టు 150 అడుగుల ఎత్తు, 196 పిఎంసిల నీటి నిల్వలు, 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో చేపట్టాలని లక్ష్యం కాగా, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన కేసుల మాఫీ కోసం, స్వార్థం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు మోకరిల్లుతూ, ప్రాజెక్టు నిర్మాణాన్ని 133 అడుగుల ఎత్తుకు కుదించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీక్షకు మద్దతుగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్వాసితులకు వైసిపి ప్రభుత్వం అన్యాయం చేయాలని చూస్తోందని, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. దీక్షలకు కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు కె.రామారావు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిఐటియు నాయకులు సిలార్ మసూద్ మద్దతు తెలిపారు. దీక్షలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్, సహాయ కార్యదర్శి కె.రాంబాబు, పట్టణ కార్యదర్శి వి.వెంకట్ పాల్గొన్నారు.

రాజస్థాన్‌లో మెడికల్ బిల్లుపై వైద్యుల నిరసన

ప్రజాశక్తి-నరసరావుపేట



నిరసన తెలుపుతున్న వైద్యులు

రాజస్థాన్ ప్రభుత్వం రైట్ టు హెల్త్ అనే మెడికల్ బిల్లును లోపభూయిష్టంగా రూపొందించి ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ నరసరావుపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు సోమవారం నిరసన తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు చేపట్టిన నిరసనలో ఐఎంఎ నరసరావుపేట అధ్యక్షులు డాక్టర్ ఎం.రామలింగారెడ్డి, కార్యదర్శి డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, సభ్యులు కొండపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడారు. వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోకుండా రాజస్థాన్ ప్రభుత్వం బిల్లును రూపొందించడం సరికాదన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్ణయంతో పాటు డాక్టర్లను సంప్రదించి మార్పుల చేయాలని కోరారు. ఇందుకోసం సాగే ఆందోళనలకు ప్రజలు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఎ సభ్యులు డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, డాక్టర్ గజ్జెల బ్రహ్మారెడ్డి, డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పోపూరి రాధాకృష్ణమూర్తి, డాక్టర్ పాలూరి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ రమారాణి, డాక్టర్ చెరుకూరి ఫణి, డాక్టర్ సూరా ప్రదీప్ కుమార్‌రెడ్డి, డాక్టర్ గజ్జెల సుధీర్ భార్గవరెడ్డి, డాక్టర్ పేరం రాజనందరెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

14 అంశాలకు మాచర్ల కౌన్సిల్ ఆమోదం

ప్రజాశక్తి- మాచర్ల : మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 14 అంశాలు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బుగ్గవాగు మంచినీటి పథకం ద్వారా పట్టణంలో తాగునీటి కొరత తీరనుందని తెలిపారు. కౌన్సిలర్ మదర్ సాహెబ్ మాట్లాడుతూ తమ వార్డులో ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చాలని, రింగ్ రోడ్ సెంటర్ వెలగపూడి రామకృష్ణ విగ్రహం నుంచి కిడ్స్ పాఠశాల వరకు రోడ్డు వేయాలని కోరారు. అధికారులతో కలిసి వార్డులోని పర్యటించి సమస్యలను పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. సమావేశంలో వైస్‌చైర్మన్ పోలూరు నరసింహారావు, పోలా శ్రీనివాసరావు, కమిషనర్ రమణబాబు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చినమస్తాన్‌రెడ్డికి ఎమ్మెల్యేల నివాళి

ప్రజాశక్తి-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు, సాగు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కల్లి చినమస్తాన్‌రెడ్డి (72) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, భార్య, కుమారుడు ఉన్నారు. చిన్నమస్తాన్‌రెడ్డి భౌతికకాయాన్ని నరసరావుపేట, గురజాల ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి సందర్శించి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండలంలో వైసిపి బలోపేతానికి, సాగు నీటి సంఘం అధ్యక్షుడిగా రైతులకు చేసిన సేవలను కొనియాడారు. చినమస్తాన్‌రెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి ఫోన్ ద్వారా పరామర్శించగా వైసిపి, టిడిపి నాయకులు నివాళు లర్పించారు. అనంతరం అంతిమయాత్రలో భౌతికకాయం ఉన్న వాహనాన్ని ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి నడిపారు. జెడ్‌పిటిసి పి.ఓబుల్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పి.రవీంద్రబాబు, మాజీ చైర్మన్ జి.సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు జి.చినకోటిరెడ్డి, పి.చక్రారెడ్డి, సిహెచ్.గోపాలరెడ్డి, పి.శివారెడ్డి పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి


పరీక్ష సామగ్రిని అందిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకులు

580 మార్కులొస్తే ఇంటర్ మేమే చదివిస్తాం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ఎన్‌ఎస్పీ కాలనీలోని కస్తూర్బా బాలికా విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థినులకు పరీక్ష సామగ్రిని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవరావు ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాగా చదివి మంచి మార్కులు సాధించాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాలలో 580 మార్కులకు పైగా సాధించిన విద్యార్థినిలకు ఇంటర్మీడియట్ రెండేళ్లు తన సొంత ఖర్చులతో చదివిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గుత్తా గోవిందయ్య పాఠశాల ప్రిన్సిపల్ ఎఫ్.రత్నశిరోమణి, అకౌంటెంట్ చాట్ల జ్యోతి జాస్మిన్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.


పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి, అధికారులు

పౌష్టికాహారంపై ప్రదర్శన

ప్రజాశక్తి-రొంపిచర్ల

పోషణ పక్షోత్సవాలను మండల కేంద్రమైన రొంపిచర్ల రాజుల బజారులోని కళ్యాణమండపలంలో ఐసిడియస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆకుకూరలు, కూరగాయలు, పచ్చళ్ళు, చిరుధాన్యాల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. వీటిని ఎంపిపి జి.బాలనాగమ్మ, తహశీల్దార్ జి.అంకారావు, ఎంపిడిఒ కె.మ్యాథ్యూబాబు సందర్శించి అభినందించారు. రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఐసిడియస్ సూపర్‌వైజర్లు కె.శశిదేవి, దేవీభాయి, షమీమ్ సుల్తానా, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

లక్ష్యాలు నిర్ధేశించుకుని చదవండి

ప్రజాశక్తి-ఈపూరు

విద్యార్థులు లక్ష్యాలు నిర్ధేశించుకుని చదవటం ద్వారా భవిష్యత్తులో మంచి స్థానాలు పొందవచ్చని చిత్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డి.కావేరి అన్నారు. మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కేజీబీవీ వసతి గృహాల్లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ట్రస్ట్ సభ్యులు సోమవారం పంపిణీ చేశారు. మొత్తం 63 మంది విద్యార్థులకు వీటిని అందించారు. కార్యక్రమంలో వసతి గృహాల వార్డెన్లు వెంకటేశ్వర్లు నాయక్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.


పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ కావేరి

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
మంగళవారం 28 మార్చి 2023



'ఫిష్ఆంధ్ర' ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

నిడుబ్రోలు మత్స్యక్షేత్ర కార్యాలయం పరిధిలోని పట్టణంలో రెండు ఫిష్ ఆంధ్ర దుకాణాలనుఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్య ఉత్పత్తులను యూనిట్ల రూపంలో అనుబంధ దుకాణాల ద్వారా ఫిష్ ఆంధ్ర పేరుతో రూపొందించిన ఈ దుకాణాలను ప్రజలు ప్రోత్సహించాలని కోరారు. నాణ్యమైన చేపలు, రొయ్యలు అందించి వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ ఎ.వెంకటేశ్వరరావు ఫిషర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎంఎస్ ప్రశాంత్ పాల్గొన్నారు.



ఆసరా మూడో విడత చెక్కులు పంపిణి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వైఎస్సార్ ఆసరాను రూరల్ గ్రామం నందివెలుగులో సోమవారం మూడవ విడత వైఎస్సార్ ఆసరా ప్రారంభించారు. అనంతరం పట్టణ 13వ వార్డు చినరావూరు కమ్యూనిటీ హాల్లో ఆసరా నిధులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని హాఫ్ పేట, ఖాజి పేట, కొలకలూరు, గుడివాడ కటెవరం, నంది వెలుగు, కంచర్లపాలెం, సోమసుందరపాలెం, తేలుప్రోలు గ్రామాల్లో 811 గ్రూపు లకు రూ.7,47,83,961 చెక్కును, తెనాలి పట్టణ పరిధిలోని 12 నుండి 18 వార్డుల్లో 2 వేల 625 మంది ద్వాక్ర మహిళలకు రూ.2.4 కోట్ల చెక్కును అందజేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి

స్వయం సహాయక సం ఘాల గ్రూపులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం మంగళగిరి మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 3686 గ్రూపులకు గాను 40 కోట్ల రూపాయలు మహిళల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కును నియోజక వర్గ వైసిపి సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ అందజేశారు. మండలానికి మూడో విడతగా రూ.10 కోట్ల15 లక్షలు జమ చేశారని అన్నారు.



'ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు'

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమాన్ని స్థానిక 15వ వార్డు స్వరాజ్ టాకీస్ నుండి సోమవారం ప్రారంభిం చారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకూ తిరుగుతూ ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు చేరు తున్నా యా లేదా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రూ.3.75 కోట్ల నిధులతో వార్డు అభివద్ధి పనులను పూర్తిచేశామని, రూ.37.13 కోట్లు నిధులను అభివృద్ధి పనులకు వెచ్చించి నట్లు చెప్పారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

మింగుడుపడని 'గోరుముద్ద'

- మాడిపోయిన పలావు, చాలీచాలని కూర
- ప్రత్తిపాడులోని ఉర్దూ పాఠశాలలో తీరు ఇది!





ప్రజాశక్తి-ప్రత్తిపాడు

జగనన్న గోరు ముద్ద అమలు తీరుపై అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో అధ్వానంగా తయా రైంది.ప్రత్తిపాడు మండల కేం ద్రంలోని ఉర్దూ పాఠశాలలో సోమ వారం మధ్యాహ్నం మాడిపోయిన ఆహారం తినలేక చిన్నారులు ఇబ్బంది పడ్డారు. గోరుముద్ద మెనూ లో కూర గాయల పలావు, గుడ్డు కూర ఉంది. పలావు మాత్రం సగం వరకు మాడిపోయింది.చాలీచాలని కూరతోనే చిన్నారులు సరిపెట్టు కోవాల్సి వచ్చింది. మాడిన పలా వును పక్కనపెట్టి మంచి అన్నంను తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పక్కనే ఉన్న ఉపా ధ్యాయులు, సచివాలయ వెల్‌ఫేర్ మండల విద్య వనరుల అధికారి పర్యవేక్షణ పూర్తి గా లోపించడంతో గోరు ముద్ద కాస్తా మాడు ముద్దగా మారింది. నీళ్ల చారు , చాలీచాలని కూరలతో భోజనం చేశామనిపిస్తున్నారని విద్యార్థుల తలిదండ్రుల విమర్శలు చేస్తున్నారు.

తీరనున్న కొండ ప్రాంతవాసుల కష్టాలు

ప్రజాశక్తి-తాడేపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి కొండ చుట్టూ గల కొండ పోరంబోకు ప్రాంతాల్లో నివశిస్తున్న ఇండ్ల ప్రజల కష్టాలు త్వరలో తీరనున్నాయి. కొండ చుట్టూ నివాసమున్న ఈ ప్రాంతం గ్రామకంఠం ఉంది. ఈ భూమిని గత ప్రభుత్వాలు 22ఎ లిస్టులో చేర్చాయి. 201 సర్వే నెంబర్ పేరుతో 80 ఎకరాల విస్తీర్ణం గల గ్రామకంఠం, కొండ పోరంబోకు కలిపి ఉన్న ఈ భూమిలో సుమారు వెయ్యి కుటుంబాలు నివాసముం టున్నాయి. 34 సంవత్సరాల నుంచి ఆపైన వంద సంవత్సరాల నుంచి వారసత్వంగా నివాసముంటున్న కుటుంబాలు ఉన్నాయి. 22ఎ లిస్టు సబ్ డివిజన్ చేయ డానికి రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సమా వేశమయ్యారు. ఒకే సర్వే నెంబర్‌గా ఉన్న ఈ భూమిని ఇటీవల సచివాలయ అధికారులు 20 సబ్ డివిజన్లుగా మార్పు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ నివశిస్తున్న ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా రిజిస్ట్రేషన్లకు నోచుకోని పరిస్థితి నెలకొంది. 201లోని 80 ఎకరాల భూమిని సబ్ డివిజన్ చేయడానికి స్థానిక ఎంఆర్ఒను కలెక్టర్, సబ్‌కలెక్టర్‌కు ఫైల్ పంపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఏప్రిల్ చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. అదే జరిగితే తమ కష్టాలు గట్టెక్కినట్టే నని కొండప్రాంత వాసులు భావిస్తున్నారు.

పైపులైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని వడ్డెరకాలనీ, సలాం హోటల్ సెంటర్ ప్రాం తాల్లో పైపులైన్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి సోమవారం స్థానికులతో కలిసి పరిశీలించారు. తాగునీటి సమస్యను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో మంచినీటి కుళాయిలు, రోడ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. వారం రోజుల్లో ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారు

ప్రజాశక్తి - మంగళగిరి

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యా నికి తూట్లు పొడుస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై విలేకరుల ప్రశ్నించగా చంద్ర బాబునాయుడు ఆయన ప్రభుత్వ హయాంలో అవినీతికి పాల్పడి కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఆ డబ్బుతో ఒక్కొక్క ఎమ్మెల్యేకు రూ.15 నుంచి రూ. 20 కోట్ల చొప్పున ఇచ్చి కొనుగోలు చేశారని ఆరోపించారు.


కమ్యూనిటీ హాలు పూర్తికి వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి లోని కొత్తూ రులో నిర్మాణంలో ఉన్న చాకలి ఐలమ్మ రజక కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. దీని నిర్మా ణ పనుల్లో జాప్యం జరుగుతోందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, రజక కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను పూర్తి చేసి త్వరగా వారికి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. నిర్దిష్టంగా పనులు పూర్తి చేయాలని అధికారులు కోరారు.

భవిష్యత్తులో ఆహారం తృణధాన్యాలే: డాక్టర్ ఖాదర్ వలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్



భవిష్యత్తులో తృణధాన్యాలే మానవులకు ఆహారంగా ఉండ బోతున్నాయని ప్రముఖ ఆహార నిపుణులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఖాదర్ వలి అన్నారు. సోమ వారం ఉదయం కెఎల్ విశ్వ విద్యా లయంలోని ఆర్ అండ్ డి హాలులో నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథులుగా హాజరైన ఖాదర్ వలి, పద్మశ్రీ యడవలి వెంక టేశ్వరరావు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఫుడ్ టెక్నాలజీ, వ్యవసాయ , బయో టెక్నాలజీ, ఫార్మసీ విభాగాల అధ్వర్యంలో నిర్వహించారు. ఖాదర్ వలి మాట్లాడుతూ ఆధునిక యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. మాంసాహారం, వరి, గోదుమల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. వాటిని అధి కంగా వాడడం వలన బాల బాలికల్లో హార్మోన్ల విడుదలలో తీవ్ర ప్రభావం చూపు తుందన్నారు. అనంతరం వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్, ఫుడ్ టెక్నాలజీ విభాగ అధిపతి డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఖాదర్ వలిని కెఎల్‌యు అధ్యాపకులు సత్కరించారు.

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా యువతులు

ప్రజాశక్తి - మంగళగిరి



ఏప్రిల్ 1వ తేదీ నుండి 5 వరకు కేరళలోని కొజికోడ్‌లో జరిగే సీనియర్ జాతీయ పవర్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీ లకు గుంటూరు జిల్లా నుండి రాష్ట్రం తరపున పాల్గొ నేందుకు ఇద్దరు మహిళా పవర్ లిఫ్టర్లు ఎంపికైనట్లుగా అసో సియేషన్ జిల్లా కార్యదర్శి జి.పుల్లేశ్వరరావు సోమవారం తెలిపారు. వి .రేవతి 67 కేజీల విభాగంలోనూ, బి చంద్రిక ప్లస్ 84 కేజీలు విభాగంలోనూ ఎంపికైనట్లుగా తెలిపారు.



రేషన్ డీలర్ కనకదుర్గకు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బోసుబొమ్మ సెంటర్‌లో రేషన్ డీలర్‌గా అందరికీ సుపరిచితురాలు అయిన పెనుమత్స కనకదుర్గ (52) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడు తున్నారు. కనకదుర్గ మృతిపట్ల సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి తాడేపల్లి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి, గంజి శ్రీనివాసరావు, బిట్రా రామారావు పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు.



కంచర్ల భూలక్ష్మికి నివాళి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘ సభ్యులు కంచర్ల భూలక్ష్మికి విశ్రాంతి ఉద్యోగుల సంఘ జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎన్ సుభాన్ సాహెబ్ సోమ వారం నివాళులర్పించారు. భూలక్ష్మి ఆదివారం రాత్రి మృతి చెందారు. భూలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల సంఘ అధ్యక్ష కార్యదర్శులు జె. రామారావు, యన్‌విఎస్ నాగేశ్వరరావు. సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు విశ్రాంత ఉద్యో గుల సంఘ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు బి.లక్ష్మణ రాజు, యు.భద్రయ్య ఎన్.శివప్రసాద్.ఆర్.సుబ్బారావు ఉన్నారు.

'గుడ్ టచ్-బ్యాడ్ టచ్'పై అవగాహన

ప్రజాశక్తి -మేడికొండూరు



మండలంలోని పేరేచర్ల ఇంటల్ హై స్కూల్ లో సోమ వారం 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్' లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎఎస్ఐ కె.లక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంటి పరిసర ప్రాంతాల వారితో, ప్రయాణించేటప్పుడు, ఇబ్బందులు ఎదు రైన ప్పుడు ఎలా స్పందించాలనే దానిపై సూచనలు చేశారు. హై స్కూల్ సెక్రటరీ కోను రాణి విజయ కుమార్ మాట్లా డారు. స్టేట్ చైల్డ్ లైన్ నోడల్ కో- ఆర్డినేటర్ బి. సూజ్ఞాన రాణి, ప్రిన్సిపాల్ కె. అశోక రాణి జయ కుమార్, ప్రధా నోపా ధ్యాయురాలు సుకన్య, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి రన్ను హుస్సేన్ పాల్గొన్నారు

ఎఎన్‌యుతో ప్రెస్ అకాడమీ ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీతో సోమవారం ఎం ఓ యు ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, విశ్వవిద్యాలయం లోని జర్నలిజం విభాగాన్ని సోమవారం సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయ రంగం పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు, పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న వ్యక్తుల నైపుణ్యాన్ని పెంపొందించేలా మరింత విద్యార్హత తోడయ్యేలా ప్రయోజన కరంగా ఉండేలా రాష్ట్ర ప్రెస్ అకాడమీ నూతనంగా డిప్లమో కోర్సులను ప్రవేశ పెట్టాలని అనుకుంటున్నదని తెలిపారు. అందుకు వేదికగా నాగార్జున విశ్వవిద్యాలయం సమన్వయంతో అభ్యర్థుల ప్రవేశాలు, తరగతుల నిర్వహణ, పరీక్షల నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. తదనంతరం విశ్వ విద్యాలయ పరిపాలనా భవనంలో ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాల గంగా ధర తిలక్, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ ఎమ్.ఓ.యూ. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ జి. అనిత, డాక్టర్ జె.మధుబాబు, డాక్టర్ మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు.



వాహనాలు ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే ముస్తఫా తదితరులు

104 వాహనాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఫ్యామిలీ డాక్టర్ ప్రక్రియను మరింత సులభతరంగా జిల్లాలో అమలు చేయటానికి నాలుగు క్రొత్త 104 వాహనాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయా వాహనాలను సోమవారం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేముస్తఫా, జెసి రాజకుమారి కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల చెంతకు వెళ్ళి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 104 సర్వీసు వాహనాలు 17 ఉన్నాయని, కొత్తగా ప్రారంభించిన 4 వాహనాలు మంగళగిరి, తాడేపల్లి, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలోని గ్రామాలలో సేవలు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్ బాబు, జీజీహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ ప్రభావతి, డిపిఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గణిక ఝాన్సీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై విస్తృత ప్రచారం



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు :నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికా ప్రకారం విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్‌లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణపై జిల్లా అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు తదితరలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకియాట్రిస్టు డాక్టర్ సాయికిరణ్ పసుపుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, నివారణ చర్యలను వివరించారు. కలెక్టర్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై తల్లితండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ మోహనరావు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవద్దుల సంక్షేమ శాఖ ఏ.డి సువార్త తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికాసానికి వైజ్ఞానిక ప్రదర్శనలు



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న రామమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు : బాల, బాలికలలో మానసిక వికాసం సజనాత్మకతలను వెలికి తీసేందుకు పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు తరచూ నిర్వహించాలని సాహితీ సమాఖ్య వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్.డి.వి.ఎస్.బి రామమూర్తి పేర్కొన్నారు. స్థానిక ది సెంట్రల్ స్కూల్ శాఖ ఆనంద తీర్థ అగ్రహారం శాఖలో విద్యార్థులు స్వయంగా మస్తిష్కాలకు పదును పెట్టి తయారు చేసుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే పండుగల ప్రాధాన్యత, దేశ భౌగోళిక, రాజకీయ స్వరూపం, గణితం, భౌతిక, రసాయనిక, సామాన్య శాస్త్రం, మానవ విజ్ఞాన శాస్త్రం, ప్రకతి లోని పశుపక్షాదులు, వివిధ రకాల పంటలు పండ్లు, పువ్వుల గురించి చిన్నారులు స్వయంగా వివరించటం ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ ఎస్పీ రామచంద్రరావు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలకుపైగా నగర విద్యారంగంలో ది సెంట్రల్ స్కూల్స్ విద్యా బోధనలో ప్రత్యేకత చాటుకుంటూ పదవ తరగతిలో రాష్ట్రస్థాయి ఫలితాలను సాధిస్తున్నదని వివరించారు.కార్యక్రమంలో నేత్ర వైద్యురాలు డాక్టర్ ఎన్.రమాదేవి, పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఎస్.జ్ఞానశ్రీ, ప్రిన్సిపాల్ ఆర్.బాలా త్రిపురసుందరి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పరిష్కరించకుంటే రూ.100 జరిమానా

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



ఏ.పి సేవా, గ్రామ/వార్డు సచివాలయాలు, మీ సేవల ద్వారా అందిన దరఖాస్తులు గడువులోపు పరిష్కరించకపోతే ఒక దరఖాస్తుకు ఒక రోజుకు రూ.100ల చొప్పున సంబంధిత అధికారులకు జరిమానా విధించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ఉత్తర్వులను కూడా జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (స్పందన) కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 145 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ మోహన్ రావు, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, డిపిఓ కేశవ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రామిక నగర్ వాసులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

గత 10 సంవత్సరాలుగా గుంటూరు రూరల్ మండలం, లాల్‌పురంలోని శ్రామిక నగర్‌లో ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు, డోర్ నెంబర్లు ఇవ్వాలని, ఇంటిపన్ను వేయాలని, వసతులు కల్పించాలని కోరుతూ శ్రామిక నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ యు.నాగేశ్వరరావు, తదితరులు స్పందనలో అర్జీ అందచేశారు. నివాసం ఉంటున్న వారంతా ఎస్సీ, ఎస్టీ, బిసి, ముస్లిం మైనార్టీ తరగతులకు చెందిన నిరుపేదలని తెలిపారు. ప్రతి రోజూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. నివాస ప్రాంతంలో కనీస వసతులు లేవని గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.



గ్రూప్ -1 పరీక్షకు గడువు పెంచాలి

గ్రూప్ 1 పరీక్షకు గడువు పెంచాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ కోరారు. ఈ మేరకు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు స్పందనలో అర్జీ అందజేశారు. గ్రూప్ 1 పరీక్షకు అతి తక్కువ సమయం ఇచ్చారని, దీని వల్ల అభ్యర్థులు సమయం సరిపోక ఇబ్బంది పడుతున్నారని, వారిపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. కనీసం మూడు నెలల సమయం ఇవ్వాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్‌క్యాలెండర్ ఇస్తామని ప్రకటించిన జగన్మోహన్‌రెడ్డి దాదాపు నాలుగేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదన్నారు. ప్రకటించిన అరకొర పోస్టులకూ తగిన సమయం ఇవ్వకపోవటం సరికాదన్నారు. తక్షణమే గడువు పెంచాలని కోరారు.

పట్టాలు మంజూరు చేయాలి

తెనాలి, 30వ వార్డు పరిధిలోని ఇందిరానగర్, చెంచుపేట వాసులకు ప్రభుత్వం మంజూరు చుసిన ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని లబ్దిదారులు స్పందనలో అర్జీ అందచేశారు. 1980లో ప్రభుత్వం 144 గజాలు చొప్పున సుమారు 100 మందికి ప్లాట్లు మంజూరు చేసిందన్నారు. అప్పటి నుండి రిజిస్ట్రేషన్లు లేకపోవటం వల్ల ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం బి.ఫారాలను రిజిస్ట్రేషన్ చేస్తున్న నేపథ్యంలో తమ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.



22ఎ జాబితా నుండి తొలగించాలి

వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు శివారులో ఉన్న సర్వే నంబర్ 351ని 2017 అక్టోబర్ 17న 22ఎ లిస్టులో చేర్చిన ఫలితంగా అప్పటి నుండి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని, తక్షణమే 22ఎ లిస్టు నుండి తొలగించాలని గ్రామస్తులు గుంటుపల్లి హనుమంతరావు, మన్నవ సుబ్బారావు, జి.కృష్ణారావు, షేక్.రంజాన్ సాహెబ్, కోటేశ్వరరావు స్పందనలో అర్జీ అందచేశారు. ఉన్నతాధికారుల ఉత్తర్వులతో 2019 నుండి రిజిస్ట్రేషన్లు జరిపారని, మళ్లీ 2020 డిసెంబర్‌లో నిలిపివేశారన్నారు. అప్పటి నుండి మళ్లీ అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, 2023 మార్చి 10న 351ని సబ్ డివిజన్లు చేసి, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసులో మాకు ఒక లెటర్ ఇచ్చారని, ఇది చూపించినా కూడా ప్రత్తిపాడు రిజిస్ట్రారు వారు చెల్లదని చెబుతున్నారన్నారు. కావున 22 ఎ జాబితా నుండి తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ యం.డి.మున్ను అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ప్రణాళికతో శ్రమించాలని కోరారు. ప్రణాళికలతో సిద్ధమైతే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అందుబాటులో ఉండే ఫీజులతో ఉన్నతమైన విద్యను అందిస్తున్న జైన్ హైస్కూల్ యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. స్కూల్ డైరెక్టర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా పరీక్షలు ప్రశాంతంగా రాసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. స్థానిక కార్పొరేటర్ సంకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఉర్దూ డిఐ ఎండి.ఖాసిం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడే తత్వాన్ని ప్రాథమిక స్థాయి నుండే పెంచుకోవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు. పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సభలో స్కూల్ ప్రిన్సిపాల్ వి.కనకదుర్గ మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్స్ అందజేశారు.



పరీక్ష కిట్లు అందచేస్తున్న ముస్తఫా, తదితరులు



అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

జిఎంసి స్పందనకు 50 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు :ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శుల పై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కమీషనర్ ఆదేశాల మేరకు అదనపు కమీషనర్ పెద్ది రోజా సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 15, ఇంజినీరింగ్ విభాగం 18, ప్రజారోగ్య విభాగం 10, రెవెన్యూ విభాగం 4, ఉపా సెల్ విభాగం 3 ఫిర్యాదులు 50 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ పాల్గొన్నారు.